# నమీబియా కు రాష్ట్రపతి పర్యటన (జూన్ 15-17, 2016)

జూన్ 07, 2016

1. రిపబ్లిక్ ఆఫ్ నమీబియా రాష్ట్రపతి, హిస్ ఎక్సెలెంసి డా. హగే గోట్ ఫ్రైడ్ గెయిన్గోట్ ఆహ్వానం మేరకు, గౌరవనీయులైన రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ జూన్ 15 నుండి 17, 2016 వరకు రిపబ్లిక్ ఆఫ్ నమీబియా కు అధికార పర్యటన పై వెళ్లనున్నారు. ద్వైపాక్షిక ముఖాముఖీ ని బలపరచటం తో పాటు, ఈ పర్యటన IAFS-III తరువాత భారత్-ఆఫ్రికా బంధాలలో సృష్టింపబడిన వేగాన్ని ముందుకు తీసుకువెళ్తుంది.

2. ఈ పర్యటన రాష్ట్రపతి చేస్తున్న మూడు-దేశాల పర్యటన లో, ఘనా తో మొదలై, కోటె డే ఇవొరే మరియు నమీబియా తో ముగిసే, భాగంగా జరుగుతున్నది, రాష్ట్రపతి తో పాటు ఒక రాజ్య మంత్రి, నలుగురు పార్లమెంట్ సభ్యులు, ఉన్నతాధికారులు, వాణిజ్య మరియు పత్రికారుల డెలిగేషన్లు వెళ్తున్నారు.

3. ఈ పర్యటనలో, ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు పరస్పర ఆసక్తి కలిగినే బహుముఖ అంశాలపై చర్చలు జరుగుతాయి. నమీబియా పార్లమెంట్ సంయుక్త సదస్సు లో, భారత్-నమిబియా వాణిజ్య కార్యక్రమములో మరియు నమీబియా సైన్స్ మరియు టెక్నాలజి విశ్వవిద్యాలయములో రాష్ట్రపతి ప్రసంగిస్తారు.

4. భారత్ మరియు నమీబియా ల మధ్య నమీబియా స్వాతంత్ర్యం ముందు నుండే ఏర్పడిన దీర్ఘకాల మరియు అద్భుత బంధాలు వున్నాయి. ITEC కార్యక్రమము క్రింద 1000 కి పైగా నమీబియ పౌరులు భారత్ లో శిక్షణ పొందారు. నమీబియా స్వాతంత్ర్యం పొందిన అనంతరం ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల నుండి అనేక మంది భారత నిపుణులు

నమీబియా ఆ దేశ విధానాలను రూపొందించటంలో పాల్గొన్నారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం మోతాదు ప్రస్తుతం సూక్ష్మంగా వున్నా, వాణిజ్య మరియు ఆర్థిక బంధాలను మరింత పెంచటానికి మంచి అవకాశం వుంది.

5. తన మూడు-దేశాల పర్యటన పూర్తి చేసుకుని గౌరవనీయులైన రాష్ట్రపతి నమీబియా నుండి భారత్ కు జూన్ 17, 2016 న ప్రయాణమవుతారు.

న్యూ ఢిల్లీ
జూన్ 7, 2016